క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

త్రిపురారం: త్రిపురారం మండల కేంద్రంలోని దుబ్బ కాలనీ, జంగాల కాలనీలో శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శంకర్‌నాయక్, శ్రవణ్‌కుమార్, మేఘన, నాగిరెడ్డి, వెంకన్న, వెంకయ్య, పుట్ట గోపాల్ రెడ్డి, ఏఎన్‌ఎంలు నూర్జాన్, సరోజా, ఆశ కార్యకర్తలు సలీమా, సైదమ్మ, కృష్ణకుమారి, పద్మ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి రూ.4 లక్షలు విరాళం



విరాళం అందజేస్తున్న లక్ష్మీనారాయణ దంపతులు

హాలియా: హాలియా పట్టణంలో అంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఈ నెల 22, 23వ తేదీల్లో నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమానికి దాత బండి లక్ష్మీ నారాయణ దంపతులు రూ.4లక్షల విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులు మోహన్ రావు, కాకునూరి నారాయణగౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వడ్డే సతీష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండునాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవాలి



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంఈఓ

చింతపల్లి: విద్యార్థిల్లు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని చింతపల్లి ఎంఈఓ అంజయ్య అన్నారు. శనివారం చింతపల్లి మండలం గడియగౌరారం, వింజమూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. పీఆర్‌ఆర్ ఫౌండేషన్ విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వాణి, శ్రీలత,వింజమూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎండీ. మొహ్మద్దీన్, లక్ష్మీకుమారి, ఫౌండేషన్ మెంబర్స్ ఆరికంటి మురళి పాల్గొన్నారు.


ధర్నాను జయప్రదం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

చింతపల్లి: కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ కోరారు. శనివారం మాల్ పట్టణ కేంద్రంలో ధర్నా కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ బీజేపీ రాజకీయ ప్రయోజనం కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉడుగుడ్ల రాములు, మాలు శాఖ కార్యదర్శి శిరీష, వాడ శీను, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మాడగొని గని, గిరి, జలాల్, పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన, అక్షరాభ్యాసం



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సూపర్‌వైజర్

వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం, ఇటిక్యాల గ్రామాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని మట్లాడుతూ ఆరు నెలలు నిండిన శిశువుకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు అందించాలన్నారు. 3– 5 సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్య అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విమల, పద్మ, జానకమ్మ, పార్వతమ్మ, పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



త్రిపురారం : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో..

త్రిపురారం: త్రిపురారం మండలంలోని చెన్నాయిపాలెం జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల విధులు, నిర్వహణపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు నర్సింహ, లక్ష్మి, దశరథనాయక్, శ్రీనివాస్, నరేందర్, ఝాన్సీ, విజయలక్ష్మి, లలిత, తిరుపతమ్మ, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పలువురు విద్యార్థులు అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురువ, ఉపాధ్యాయులు ప్రవీణ్, రాంరెడ్డి, పార్వతి, రమణాచారి, సలీమ, నిర్మల, కిరణ్ ఉన్నారు.



మిర్యాలగూడ : కొండ్రపోల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రులు, అధికారులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వరలక్ష్మితో పాటు ఉపాధ్యాయులు తదితరులున్నారు.

చింతపల్లి: మండలంలోని గడియగౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యాశాఖ మంత్రిగా కీర్తన, విద్యాశాఖ డైరెక్టర్‌గా లక్ష్మి, చీఫ్ సెక్రటరీగా పి.అరుణ్, కలెక్టర్‌గా మహమూద్, డీఈఓగా నందిని, సీఈఓగా వరలక్ష్మి, ఎమ్మెల్యే పి.వంశీ, ఎంపీగా నాని, ఆర్‌జేడీగా కె.పూజ, మున్సిపల్ చైర్మన్ అశ్విని, అదనపు కలెక్టర్ సంజన, సర్పంచ్ వై.దివ్య, హెచ్‌ఎంగా సాయివర్దన్, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా ప్రణతి వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు బి.వెంకటేశం, కె.కృష్ణారెడ్డి, వాణికుమారి, శ్రీలత, హేమ, ఎన్.వెంకటేశ్వర్లు, సుమలత, కృష్ణయ్య, సువర్ణ, అన్నపూర్ణ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అడవిదేవులపల్లి : స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



చింతపల్లి : గడియగౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

చివరి భూములకు నీరందేలా కృషిచేస్తా

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



వజీరాబాద్ మేజర్ కాల్వ తూమును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : చివరి భూములకు నీరందించేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం వద్ద వజీరాబాద్ మేజర్ కాల్వను ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వజీరాబాద్ మేజర్ కాల్వ ద్వారా వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తుండడంతో కాల్వ చివరి గ్రామాల భూములకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారబందీ పద్ధతిని రద్దు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాల్వలో చెత్త పేరకుపోవడంతో నీటి ప్రవాహ వేగం తగ్గి చివరి భూములకు చేరడం లేదని, తక్షణమే చెత్తను తొలగించాలన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి ప్రతి ఎకరాకు నీరందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీలో బీజేపీ విజయంపై సంబరాలు



మిర్యాలగూడ టౌన్ : స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్ : ఢిల్లీ ఫలితాల్లో బీజేపీ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల శనివారం ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, సీనియర్ నేత బంటు సైదులు మాట్లాడారు. ఢిల్లీలో 27 ఏళ్ల తరువాత బీజేపీకి తిరుగులేని మెజార్టీ వచ్చిందన్నారు. కేంద్రంలో బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఢిల్లీలో విజయానికి ఉపయోగపడిందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ తిరుగులేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సజ్జల నాగిరెడ్డి, కొండేటి సరిత, బంటు గిరి, చిలుకూరి శ్యాం, వెంకటరమణ, రమేష్, మూల రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, సోములు, వేణు, భాషా తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి

దేవరకొండ: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్, సీనియర్ నేత బెజవాడ శేఖర్ అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం ఆ పార్టీ నాయకులు దేవరకొండ పట్టణంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి విజయోత్సవాలు జరపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్కుల సుధాకర్, నక్క వెంకటేష్, అంకూరి నర్సింహ, నేతాళ్ల వెంకటేష్, గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, ఇడెం రవి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లిలో శనివారం బీజేపీ విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జంగిటి మల్లేష్‌యాదవ్, అంజినాయక్, జితేందర్, కుంభం యాదగిరి, భూతరాజు భరత్‌కుమార్, ఎండి.జహీర్, గంట శ్రీను, రమేష్, చందు, రమేష్, శ్రీకాంత్, విజయ్, మల్లేష్, దేవేందర్, శివ పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బీజేపీ నాయకులు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, దావ శ్రీనివాస్, శివర్ల రమేష్, కుకడపు రామకృష్ణ, మోర వెంకటరమణ, గుర్రం వెంకటరమణ, జహంగీర్, వెన్నం శేఖర్, గొడుగు శీను, బొడ్డు మహేష్, గజ్జ అభినవ్, మాసని సైదులు, నాళ్ల శివకుమార్, వనం శేషు తదితరులు పాల్గొన్నారు.

డిండిలో బీజేపీ నాయకుల సంబరాలు

డిండి: ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ గెలుపొందడాన్ని హర్షిస్తూ శనివారం డిండిలో ఆ పార్టీ స్థానిక నాయకులు సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఏటి.రాధిక, సైదా, అమృత్, శ్రీను, రాఘవేంద్ర పాల్గొన్నారు.

వైభవంగా శివ వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



శివ వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు

హాలియా : మున్సిపాలిటీ కేంద్రంలోని సాగర్ ఎడమ కాల్వ సమీపంలో ఉన్న శ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి శివ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి కల్యాణం మహోత్సవం కనుల పండవగా జరిగింది. అర్చకుడు బ్రహ్మశ్రీ గొట్టిముక్కల నర్సింహాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకాలు, హోమం, పూజా కార్యక్రమాలు చేపట్టిన అనంతరం స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శివ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని హాలియా పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకలను తిలకించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మశ్రీ చెన్నోజు మోహనా చారి, కార్పెంటర్ యూనియన్ సంఘం పట్టణ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్యచారి, స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు కటకం మురళిచారి, గౌరవ అధ్యక్షుడు మునగాల పురుషోత్తంచారి, ఓరువాల నారాయణచారి, బొడ్డుపల్లి రాంచందర్, కటకం శంబయ్యచారి, దారోజు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శులు చేపూరి కొండలా చారి, నాగార్జున, పరిపూర్ణచారి, నారోజు సత్యచారి, మేలోజు సత్యనారాయణ చారి, మేలోజు శ్రీనివాస్ చారి, అంజయ్య చారి, తొడోజు యాదగిరిచారి, వెంకన్న చారి, వెంకటాచారి, శివకుమార్ చారి, తారక బ్రహ్మచారి, కృష్ణచారి, శ్రీనివాస్ చారి, ఓరువాల లక్ష్మణాచారి, నాగార్జున, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న పూల రవీందర్

మిర్యాలగూడ టౌన్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. శనివారం పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గల ఎమ్మెల్సీ కార్యాలయంలో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. గురుకుల, మోడల్‌స్కూళ్లల్లో ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించడంతో పాటు ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గురుకులాల్లో పనివేళలు మార్చడం, ఉపాధ్యాయులకు మంచి పీఆర్‌సీని ఇప్పిస్తానన్నారు. సమావేశంలో మండల విద్యాశాధికారి రవినాయక్, హెచ్‌ఎంలు గోపినాయక్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు వీర రాఘవులు, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, రాష్ట్ర నాయకులు కాశీ యాదవ్, కృష్ణకాంత్ నాయక్, చాపల శ్రీనివాస్, పులిజాల విష్ణుకుమార్, మాలి సైదులు, వెంకట్, జానయ్య, శ్రీనివాస్, దయాకర్, రవి, శ్రీనివాస్, భగవాన్‌నాయక్, వీర నారాయణ, నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

మాదిగలకు అన్యాయం

చింతపల్లి: ఎస్సీ వర్గీకరణ కేటాయింపుల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు కోడి దుటి లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 32 లక్షలమంది ఉన్న మాదిగలకు 9శాతం, 15 లక్షలుగా ఉన్న మాలలకు 5శాతం రిజర్వేషన్ కేయటాయించడం దారుణమని పేర్కొన్నారు. మాదిగలకు 11 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు.

రోడ్డు వెంటే చెత్త డంపింగ్

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో సీసీ రోడ్డు వెంటే చెత్త పోసేస్తున్నారు. దీంతో రోడ్డు డంపింగ్ యార్డుగా మారుతోంది. కొందరు వ్యాపారులు రాత్రి సమయంలో ఇలా రోడ్ల పక్కనే చెత్త పడేస్తున్నా.. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా రోడ్లపక్కన చెత్తను పడేసే వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో 1999–2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు శనివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీని వాస్, చక్రాదర్, ఆంజనేయులు, అశోక్, యాద య్య, పూర్వ విద్యార్థులు వేణు, రాంబాబు, అన్వర్, ఖాదర్, లక్ష్మణ్, రసూల్, ప్రవీణ్, కిరణ్, సంధ్య, గీత, లీలావతి, అన్నపూర్ణ, స్వాతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

యువతను ప్రోత్సహించేందుకే కబడ్డీ పోటీలు



డిండి: క్రీడలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ మౌనిక



తిరుమలగిరి(నాగార్జునసాగర్): కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

డిండి: గ్రామీణ యువతను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్–యువ తేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. శనివారం డిండి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తలపెట్టిన మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. యువత.. పోలీసులతో ఫ్రెండ్లీగా ఉంటూ గ్రామాల బాగు కోసం పాటుపడాలని, ఈ నేపథ్యంలో గ్రామాల్లో జరిగే నేరాలకు సంబంధించిన విషయాలను పోలీసులకు తెలియజేయాలని సూచించారు. క్రీడా విజేతలకు సీఐ సురేష్, ఎస్‌ఐ రాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోప్యా నాయక్, డి.వెంకటేశ్వరరావు, సాయికుమార్, శైలేష్, శ్రీనివాస్‌గౌడ్, ఏటి కృష్ణ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ బీసన్న అన్నారు. మిషన్ పరివర్తన్–యువతేజం కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక అధికారులతో కలిసి సీఐ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే కఠోర సాధన కీలకమన్నారు. అంతకుముందు సీఐ కాసేపు క్రీడాకారులతో కబడ్డీ ఆడి ఉత్తేజపరిచారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వీరశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, ఎంపీడీఓ మల్లీశ్వర్, ఎంఈఓ కొనమంచిలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శేఖర్, చవ్వా నాసర్‌రెడ్డి, ఆవుల నాసర్‌రెడ్డి, కొండలు, పిట్టల కృష్ణ, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

అడవిదేవులపల్లి : మిషన్ పరివర్తన్– యువతేజం కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీలో ప్రథమ బహుమతి అడవిదేవులపల్లి, ద్వితీయ బహుమతి ఎస్టీ బాలుర హాస్టల్, తృతీయ బహుమతి ముదిమాణిక్యం గెలుచుకున్నాయి. విజేతలుగా నిలిచిన వారిని ఎస్‌ఐ శేఖర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని బాలాజీనగర్‌లో గల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ 53వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి విఘ్నేశ్వర పూజ, అగ్ని గుండం, సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కరెంట్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వేర్వేరుగా హాజరై స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వాచ్యా తండా గ్రామంలో వేంకటేశ్వరస్వామి నూతన ఆలయ నిర్మాణానికి బీఆర్‌ఎస్ మండల నాయకులు శనివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నల్లమోతు సాంబశివరావు, హతీరాంనాయక్, మేగ్యానాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, లావూరి శ్రీనునాయక్, పెద్దకోటిరెడ్డి, సోమ సైదిరెడ్డి, మాలావత్ రవీందర్ నాయక్, వెంకటేశ్వర్లునాయక్, బుల్లెట్ ఆనంద్, సూర్యానాయక్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

పన్నులు, అద్దె బకాయి చెల్లించకపోతే చర్యలు



మున్సిపల్ కమిషనర్‌కు ఆస్తి పన్ను చెక్కు అందజేస్తున్న ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఆస్తి, నీటి పన్నులతో పాటు కాంప్లెక్స్ అద్దె బకాయిలు చెల్లించకపోతే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. మిర్యాలగూడలో మినా ఇంజనీరింగ్ మహిళా కళాశాల చైర్మన్ ఎండీ మహిమూద్ అలీ.. ఆస్తి పన్ను బకాయి ఉండడంతో వారం క్రితం అతనికి నోటీసులు అందజేశారు. దీంతో శనివారం ఆస్తి పన్ను రూ.10.18 లక్షల చెక్కును కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ఇప్పటివరకు రూ.16 కోట్ల ఆస్తి పన్ను బకాయి ఉండగా రూ. 5 కోట్ల 76 లక్షల వసూలు అయినట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని ఎన్‌టీఆర్ కాంప్లెక్స్‌లో గల 88 దుకాణాల్లో రూ.75 లక్షల అద్దె బకాయి ఉందని, వీటిలో రూ. 12 లక్షలు మాత్రమే చెల్లించినట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్‌ఓ జి.జ్ఞానేశ్వరి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

హాలియా : ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అన్నారు. విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించాలని కోరుతూ శనివారం వారు ప్రచారం చేపట్టారు. అనుముల మండలంలోని చింతగూడెం, చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలకు వెళ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులు చేరేలా అవగాహన కల్పించారు.

దరఖాస్తులన్నీ ఆన్‌లైన్

మిర్యాలగూడ టౌన్ : ప్రజా పాలన, గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని తహసీల్దార్ హరిబాబు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల నమోదును ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలిటీలో 10, 584, మండలంలోని గ్రామాల్లో నుంచి 3, 255 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

నిధులు కేటాయించడంలో కేంద్రం విఫలం



నిరసన వ్యక్తం చేస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో విఫలమైందని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. శనివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కేంద్రం విభజన హామీలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి, సామాజిక వర్గాలకు వ్యతిరేకంగా విద్య, వైద్యం, కనీస అవసరాలను తీర్చే విధంగా కేంద్ర బడ్జెట్ లేదన్నారు. కార్యక్రమంలో వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశి, భరత్, మల్లేష్, సందీప్, జ్యోతి, వినయ్, కమలమ్మ, సాలమ్మ, నాగరాజు, కిరణ్ పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

దేవరకొండ: ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవాల్లో భాగంగా శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలను ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంకూరి శ్రీకాంత్ ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమల గోపిచంద్, హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.